@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | మంగళవారం 26, నవంబర్ 2024 | పేజీలు: 04




# పాలకుర్తిలో సామాజిక న్యాయం సముచిత స్థానం

## ప్రజాపాలనకు నిలువుటద్దం..



- అన్ని వర్గాలకు అగ్రతాంబూలం..
- వ్యవసాయ మార్కెట్ కమిటీల నియామకాలు
- చెప్పేది చేస్తాం.. చేసేది చెప్పుతాం
- మాట తప్పం.. మడిమ తిప్పం
- పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

వరంగల్ బ్యూరో, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 25:

పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీల లో చైర్‌మెన్లు, వైస్ ఛైర్‌మెన్లు, డైరెక్టర్ల నియామకాలు జరిగాయి. ఇందులో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించారు పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి.సామాజిక వర్గాలను దృష్టిలో ఉంచుకొని కోడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎస్సీసామాజిక వర్గానికిచెందిన నల్ల ఆండలు,పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా (ఎస్టీ) లంబాడీ సామాజిక వర్గానికి చెందినలావుడ్యా మంజుల, అలాగే తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా (ఓసీ) రెడ్డి సామాజిక వర్గానికి చెందిన హనుమాండ్ల తిరుపతి రెడ్డిలను నియమిస్తూ.. డైరెక్టర్లలో మెజార్టీగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని నిమించి ఆయా వర్గాలను కూడ సంతృప్తి పర్చారు.ఈఎన్నిక ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగింది. దీంతో పాలకుర్తి నియోజకవర్గంలోని


మిగతా 2లో..














# పాలకుర్తిలో



# సామాజిక న్యాయం..
# సముచిత స్థానం



(మొదటి పేజీ తరువాయి..)

మార్కెట్ కమిటీల నియామక ప్రక్రియను పూర్తయింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అనుటకు ఈ మర్కెట్ కమిటీల నియామకాలే నిదర్శనం. ఎలాంటి విమర్శలకు తావివ్వకుండ పారదర్శంగా జగినట్లు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలియజేస్తున్నారు. ఏద్కైతే చెప్పుతామో అదే చేస్తమని, మాట ఇచ్చి మాట మార్చే న్కైజం కాదని మడిమ తిప్పమని పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశ్వసినిరెడ్డిలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కమటి ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రజలకు ఏలోటు రాకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కమీటీల పాలక మండలి రైతులు పండిరచిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర పలికేటట్లు,అర్థి, దళారుల చేతిలో రైతులు మోసపోకుండ చర్యలు తీసుకుంటామని, మాపై నమ్మకంతో ఎన్నుకొని ఈ పదవులు కట్టబెట్టినందుకు పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశ్వసినిరెడ్డిలకు నూతన కమిటి కృతజ్ఞలు తెలిపారు.

















## ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించాలి..

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళిధర్

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–నవంబర్ 25:

కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాల నిర్వహణ లో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి కార్యలయం లో వైద్యాధికారులకు, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్, లేప్రసి నోడల్ సూపర్వైజర్స్ ల తో జరిపిన సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. డిసెంబర్ 02 వ తేదీ నుండి 15 వతేదీ వరకు నిర్వ%శీ%హిచే కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమములో ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని,రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని అన్నారు. అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపైన సమీక్ష నిర్వహిస్తు గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేయాలని గర్భిణీ స్త్రీలు ప్రసవానంతరము ఆశా కార్యకర్తలతో పాటు గృహ సందర్శన చేసి ఫాలోఅప్ చేయాలని,స్త్రీలకు సంబంధిచిన రుగ్మతలు ఏమైనా ఉంటే వాటిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి రిఫర్ చేయాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మి నారాయణ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య, యెల్లయ్య, వనకర్,లవరం, ఆరోగ్య విద్యా బోదకులు, రాజు, గీత, పురుషోత్తమ్,శారధ, సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ,ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ మంగమ్మ, వైద్యాధికారులు,లేప్రసి నోడల్ సూపర్వైజర్స్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పత్తి రైతులకు కింటాకి రూ.పదివేలు కేటాయించాలి

- దళారుల చేతుల్లో పత్తి రైతులు మోసపోవద్దు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోనకల్లు మండల మాజీ అధ్యక్షులు ఇరుగు జానేష్

నేటి ఫోకస్ న్యూస్, బోనకల్లు–మాగి ముఖేష్:

జిల్లాలోని పత్తి రైతులకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పత్తి రైతులకు క్వింటాలకు పదివేల రూపాయలు సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ అధ్యక్షులు ఇరుగు జానేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దళారి వ్యాపారస్తులను గ్రామాలలో పత్తి కొనుగోలు చేయకుండా లైసెన్స్ దారులు మాత్రమే రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. దళారి వ్యాపారస్తులు విచ్చలవిడిగా అప్పుల పాలై రైతుల దగ్గర నేరుగా ఇంటికి వెళ్లి మీరు డబ్బులు అవసరం ఉన్నాయి, కాబట్టి మేము నగదు చెల్లిస్తాం అని వారిని ఒప్పించి పత్తిని తక్కువ రేటుకు కొనుగోలు చేసి, పత్తి మిల్లుల దగ్గర అధిక రేట్లకు విక్రయించే విధంగా దళారీ వ్యాపారస్తులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. అగ్రికల్చర్ అధికారులు తక్షణమే లైసెన్స్ ఉన్నవారు మాత్రమే నాణ్యమైన ధరలతో రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేయాలి లేదా దళారి వ్యాపారస్తులు ఎవరైనా పత్తి కొనుగోలు చేస్తే కఠిన శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కాబట్టి పెరిగిన కూలి రేట్లకు మందులకు అనుగుణంగా పత్తి రైతులకు మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి అన్నదాతలకు ఆదర్శమైన ప్రజా ప్రభుత్వం అనే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దళారి వ్యాపారస్తులను కట్టడి చేయకపోతే విచ్చలవిడిగా చెలరేగిపోయి తక్కువ ధరకు రైతులతో కొనుగోలు చేస్తే రైతులు ఇంకా అప్పులో కోరుకుపోయి ఆత్మహత్యలే శరణమని నిర్ణయించుకుంటారని ఆయన అన్నారు. కాబట్టి తక్షణమే రైతులు దళారి వ్యాపారస్తులపైన కఠినమైన చర్యలు తీసుకొని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# కలకోట నుంచి మోటమర్రి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలి

### -ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను కోరిన సిపిఐ నాయకులు

(నేటి ఫోకస్ న్యూస్) బోనకల్లు మాగి ముఖేష్:

బోనకల్ మండల పరిధిలో ఉన్న కలకోట నుంచి మోటమర్రి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు సోమవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకోట నుంచి రాయన్నపేట రోడ్డు వరకు కొంత మాత్రమే బాగున్నప్పటికీ, రాయన్నపేట నుంచి మోటమర్రి వరకు రోడ్డు మాత్రం అత్యంత ప్రమాదకరంగా మారిదని అన్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని అన్నారు. రోడ్డు మొత్తం ఎగుడుదిగుడుగా, పెద్దపెద్ద గుంతల పడి ప్రమాదకరంగా తయారై, నిత్యం ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జెసిబి ద్వారా ఎగుడు దిగుడుగా ఉన్న రోడ్డును, పెద్దపెద్ద గుంతలను చదును చేశారని, అయినప్పటికీ రైల్వే పనుల్లో భాగంగా భారీ వాహనాలు తిరిగి మరల గుంతలు ఏర్పడ్డాయని అన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, ప్రజావాణి ప్రత్యేక అధికారులు దృష్టి సారించి శాశ్వత మరమ్మతులు




చేపట్టాలని ప్రజావాణిలో కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు మోటమర్రి విద్యా కమిటీ మాజీ చైర్మన్ వంగాల శ్రీనివాసరావు, వంగాల బిక్షాలు, తాటికొండ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

(నేటి ఫోకస్ న్యూస్) బోనకల్లు మాగి ముఖేష్:

మండల పరిధిలో గల చిన్న బిరవల్లి గ్రామపంచాయతీ నందు కోట యోహాను కుమారుడు రాజుకు ఇటీవల ఆపరేషన్ అయినందున గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్ధన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరు అయినది అట్టి చెక్కును గ్రామ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారునకు అందజేయడం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరి కొరకు సిఫారస్ చేసిన పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గారావు వారికి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గత్తం బాలరాజు,కార్యదర్శి భూషి శివాజీ, గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, ఖమ్మంపాటి యోహన్, కమిటీ సభ్యులు కోటపర్తి సతీష్, సోమ శాంతయ్య,లింగాల అజయ్, ఎస్సీ సెల్ ముళ్లపాటి అబ్రహం, యూత్ సభ్యులు గత్తం పున్నారావు, తోటమాల రవి, మొదలగు వారు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో పింఛన్ కోసం రోడ్డెక్కిన వృద్ధులు

నారాయణపేట,నవంబర్25(నేటి ఫోకస్ న్యూస్):

పింఛన్ కోసం వృద్ధులు నిత్యం ఏదో ఒకచోట రోడ్డెక్కుతున్నారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం పింఛన్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు హయాంలో నెలనెలా సక్రమంగా పింఛన్ ఇచ్చేవారన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీస్‌లో డబ్బులు ఇచ్చేవారని, ఈ నెల 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. పోలీసులు వృద్ధుల వద్దకు చేరుకొని రెండ్రోజుల్లో పింఛన్ ఇచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వృద్ధులు నిరసన వ్యక్తం చేశారు.

## ఫుడ్ పాయిజన్‌కి గురైన విద్యార్థిని శైలజ మృతి

**గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి**

**రేవంత్ సర్కార్ నిర్లక్ష్యానికి బలైన విద్యార్థిని**


**మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ.. విద్యార్థికి కన్నీటి నివాళి**

హైదరాబాద్,నవంబర్25(నేటి ఫోకస్ న్యూస్):

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి గురై గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి ) చెందింది. అక్టోబర్ 30న వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగగా 64 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేర్పించారు. రిలో ఇద్దరు కోలుగా శైలజ పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు. దాదాపు 20 రోజులుగా చికిత్స పొందిన ఆమె చివరకు మృత్యువాత పడ్డారు. శైలజ మృతితో తల్లిదండ్రులు, బంధువు ల రోదనలు మిన్నంటాయి. కాగా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గురుకుల పాఠశాలలు అధ్వాన్నంగా మారి విద్యార్థులు చనిపోతున్నారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి బలైపోయిన వాంకిడి గిరిజన గురుకుల విద్యార్థిని శైలజకు కన్నీటి నివాళి అర్పిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. మీ ప్రాణాలు బలి తీసుకున్న పాపం.. ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతదన్నారు. 25 రోజులుగా నువ్వు వెంటిలేటర్ మీద అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబుదారీ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.శైలజ తల్లిదండ్రులకు గుండె కోతను మిగిల్చిండు సీఎం రేవంత్ రెడ్డి. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. విషాహారం వల్ల కన్నుమూయటం కలిచి వేస్తున్నది. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపం. అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం విద్యార్థిని ప్రాణాల మీదకు తెచ్చింది. నిమ్స్ ఆసుపత్రిలో బిడ్డను పట్టుకొని అక్కడే ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడంలోనూ కాంగ్రెస్ సర్కార్ పూర్తి వైఫల్యం చెందింది. చివరకు ఆ అమ్మాయి చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశంతో, దొంగ చాటున మృతదేహాన్ని తరలిస్తుండడం సిగ్గుచేటు. గిరిజన విద్యార్థినీ కుటుంబానికి బాధ్యత వహించి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు





### - ఎమ్మెల్యే దంపతులు చిక్కుడు వంశీకృష్ణ అనురాధ పాల్గొన్నారు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 25

శ్రీశైలం ఉత్తర ద్వారం అయినా శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన ఆలయ సిబ్బంది మరియు పాలకమండలి సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు దంపతులు డాక్టర్ చిక్కుడు అనురాధ వంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి ఉమామహేశ్వర స్వామి శివుడికి అభిషేకాలు పూజలు నిర్వహించి అదేవిధంగా ఎమ్మెల్యే దంపతులు ఇద్దరు కలిసి కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేశారు తధానంతరం కార్తీకదీపం లను తొలగించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి శాలువాతో సన్మానించడం జరిగినది. అదేవిధంగా ఆలయ వేద పండితుల ఆశీర్వచనం తీసుకోవడం జరిగినది. తదనంతరం కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా పాలకమండలి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించి భజన బృందాలతో స్వామివారి శివనామాలతో పల్లకి సేవా దేవస్థాన వీధుల వెంబడి ఊరేగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఇందిరా శక్తి క్యాంటీన్ ప్రారంభం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భారత్ నవంబర్ 25





అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంతంలో స్వయం సహాయక సంఘాల ఆదివారంలో ఏర్పాటు చేసిన ఇందిరా శక్తి క్యాంటీన్ అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ స్వయం సహకార సంఘాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అన్ని రకాలుగా తోడ్పాటు నేస్తుందని అదేవిధంగా స్వయం సహకార సంఘాల ఆధ్వర్యంలో అచ్చంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంతంలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ ను ఇంకా మరిన్ని తోడుపాటు ఇస్తానని తెలియజేశారు అదేవిధంగా ఆ క్యాంటీన్లో భోజనాలను నాణ్యత పాటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి. అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం, టౌన్ ప్రెసిడెంట్ కటకం రఘురాం, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన 5,431 మందికి లీగల్ నోటీసులు

### వాహన యజమానుల పెండింగ్ చలాన్ల డేటా సేకరణ

వరంగల్,నవంబర్25(నేటి ఫోకస్ న్యూస్):

వరంగల్ నగరంలో నిత్యం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించి వారికి లీగల్ నోటీసులు అందజేసే పనిలో పడ్డారు ట్రాఫిక్ పోలీసులు. పోలీసులు తమ వాహనంపై పదికి పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహన యజమానుల డేటాను సేకరించారు , వారిలో ఇప్పటివరకు 5,431 మందికి లీగల్ నోటీసులు పంపారు. నగర పోలీసులు తరచూ తనిఖీలు నిర్వహించి అక్రమార్కులకు జరిమానాలు విధించడం ద్వారా ఈ పద్ధతిని అరికట్టేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రస్తుత సంవత్సరంలో ట్రాఫిక్ పోలీసులు 1115 మందిపై చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచి జరిమానాలు వసూలు చేశారు. నగరంలో అక్రమాలకు పాల్పడిన 71,782 వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయని పోలీసులు గుర్తించి, వాటిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొలుత మూడు చలాన్లు దాటిన వాహనదారులపై చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచారు. చలాన్లు చెల్లించకుండా తప్పించుకున్న వాహనదారులను స్పెషల్ డ్రైవ్‌లో పట్టుకుని వారి వాహనాలను సీజ్ చేశారు. గతంలో రెండుసార్లు చలాన్లపై భారీ రాయితీ ఇచ్చినా చాలా మంది వినియోగించలేదు. ప్రస్తుతం 150 పెండింగ్‌లో ఉన్న చలాన్ వాహనాలు నగర రోడ్లపై తిరుగుతున్నాయని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. జరిమానా విధించిన మూడు రోజుల్లోనే ఇ-చలాన్‌లు స్వయంచాలకంగా కోర్టుకు రిఫర్ చేయబడతాయని, ఉల్లంఘించిన వారిపై ప్రత్యక్ష చర్యలు తీసుకునే అధికార పరిధి పోలీసులకు లేకుండా పోతుందని పోలీసు అధికారులు వెల్లడించారు . పర్యవసానంగా, చలాన్లతో సంబంధం ఉన్న భయ భావం ప్రజల్లో తగ్గిపోయింది.ట్రాఫిక్ పోలీసులు అత్యధిక సంఖ్యలో ఉల్లంఘనలకు పాల్పడుతున్న వాహనాలను గుర్తించారు, చాలా వాహనాలు తక్కువ ప్రభావంతో ఏడాది పొడవునా నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తున్నాయని సూచిస్తున్నాయి. "ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు వాహనాలపై చలాన్‌లు నిరంతరం జారీ చేయబడతాయి , మొత్తం పెరుగుతూనే ఉంటుంది. వాహన యజమాని దానిని విక్రయించడానికి ప్రయత్నించే వరకు ప్రభావితం కాదు, ఎందుకంటే అమ్మకం సమయంలో %=ూ% ద్వారా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ అందించబడుతుంది , ఆ తర్వాత మాత్రమే పెండింగ్ చెల్లింపులను పరిష్కరించాలి, "అని ఒక అధికారి తెలిపారు. ఈ ఏడాది చివరి వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న చలాన్లన్నీ చెల్లించేలా చూడాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించారు.

## ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు ముమ్మర ఏర్పాట్లు

**కొత్తగా మరో నాలుగు ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి..**

**తొలుత అందుబాటులోకి రానున్న మామునూరు ఎయిర్‌పోర్టు**

హైదరాబాద్,నవంబర్25(నేటి ఫోకస్ న్యూస్):

తెలంగాణలో కొత్తగా మరో నాలుగు ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్‌లోని మామునూరు, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సీఎం రేవంత్ సర్కారు రెడీ అయ్యింది. ఇక కేంద్రంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా తెలుగు వ్యక్తి రామ్మోహన్‌నాయుడు ఉండడంతో అనుమతుల విషయంలోనూ సానుకూల స్పందన వచ్చే ఛాన్స్ ఉంది. అయితే హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే అతిపెద్ద నగరమైన వరంగల్‌లో ఉన్న మామునూరులో తొలుత ఎయిర్‌పోర్టు అందుబాటులోకి రానుంది. తొలి విడతలో మామునూరు ఎయిర్‌పోర్టును చిన్న విమానాల రాకపోకలకు అనుగుణంగా సిద్ధం చేస్తారు. వరంగల్ మహానగరం మాస్టర్ ప్లాన్ తయారీకి ఇప్పటికే ఆమోదం లభించింది. మాస్టర్ ప్లాన్ అమలుతో పాటు మామునూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి ప్రక్రియను 2025 డిసెంబరుకల్లా పూర్తి చేయాలని తెలంగాణ సర్కారు టార్గెట్‌గా పెట్టుకుంది. ఆ తర్వాత 2027 సంవత్సరం నాటికి రెండో దశలో పెద్ద విమానాలు, కార్గో విమానాల ఆపరేషన్‌కు వీలుగా మామునూరు ఎయిర్ పోర్టును డెవలప్ చేస్తారు. వాస్తవానికి నిజాం నవాబు పాలనా కాలంలో మామునూరులో ఎయిర్ పోర్టు ఉండేది. దీనికి ఇప్పటికే 696.14 ఎకరాల భూమి ఉంది. ఎయిర్ పోర్టు కోసం అదనంగా మరో 253 ఎకరాలను సేకరించేందుకు తెలంగాణ సర్కారు రూ.205 కోట్లను ఇటీవలే విడుదల చేసింది. రాబోయే నాలుగేళ్లలో భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు కూడా అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కోసం మూడు మండలాల పరిధిలో దాదాపు వెయ్యి ఎకరాల్లో భూసేకరణపై ఓ అంచనాకు వచ్చారు. రామగుండం పట్టణం సమీపంలో ఉన్న బసంత్‌నగర్‌లో గతంలోనే ఎయిర్‌పోర్టు ఉండేది. బీకే బిర్లా తమ సిమెంట్ పరిశ్రమ సమావేశాలకు రావడానికి దీన్ని అప్పట్లో ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఇదే ప్రాంతంలో కొత్తది ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు యోచిస్తోంది. ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు దాదాపు 1,592 ఎకరాల్లో భూమి రెడీగా ఉందని తెలుస్తోంది. అయితే ఈ మూడు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) నుంచి అనుమతులను పొందాల్సి ఉంది.

## లగచర్ల ఘటనలో అమాయకులను జైల్లో పెట్టారు

### కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

హైదరాబాద్,నవంబర్25(నేటి ఫోకస్ న్యూస్):

లగచర్ల ఘటనలో అమాయకులను జైలులో పెట్టారని, కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన సంగారెడ్డి జిల్లా కంది జైలులో లగచర్ల బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బక్కి వెంకటయ్య మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డికి గ్రౌండ్ లెవల్ రిపోర్టు ఇస్తామని చెప్పారు. లగచర్ల, రొటిబండ తండాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం పర్యటించిందని, ఇప్పటికీ గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారన్నారు. కలెక్టర్‌పై దాడి ఘటన దురదృష్టకరమని, కానీ అమాయకులను జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్కశంగా వ్యవహరించారని, అర్ధరాత్రి ఇండ్లల్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి స్టేషన్ బెయిల్ ఇవ్వడం సరికాదని, ఇది ఎస్సీ, ఎస్సీ యాక్టుకు విరుద్ధమన్నారు. అట్రాసిటీ కేసులపై స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలిసి విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమమంలో దళిత సంఘాల నాయకులు జగన్, దుర్గాప్రసాద్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోనూ స్టార్ పవన్

## రానా షోలో నాని హాట్ కామెంట్స్

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై నటుడు నాని ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పవన్‌కు మద్దతుగా నిలిచిన హీరోల్లో నాని (బౌజీనితి) ఒకరు. ఆయనకు మద్దతుగా పోస్ట్ పెట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. తాజాగా పవన్ గురించి రానా దగ్గుబాటి షోలో మాట్లాడారు. పవన్ సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ పవర్ స్టారే (ఖన్గీ÷తిబితిఇుజీ ÷ఔనీలిసబబిజీస) అని అన్నారు. 'సినిమాల్లో పవన్ కల్యాణ్ స్టార్‌గా ఎలా ఎదిగారో తెలిసిందే. అయితే రాజకీయాల్లోనూ ఆయన అదే స్థాయిలో ఎదిగారు. అక్కడ కూడా పవర్‌స్టార్ అని నిరూపించుకున్నారు. ఎంతోమందికి స్ఫూర్తినిచ్చారు' అని నాని అన్నారు. కామెంట్స్‌పై రానా స్పందిస్తూ.. పవన్ చాలా కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. ఆయన నిజంగానే సూపర్‌స్టార్ అని రానా అన్నారు. రాజకీయాలు కూడా సినిమాల్లాగే ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నానితోపాటు ప్రియాంక అరుల్ మోహన్ కూడా పాల్గొన్నారు. రానా ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. ఈ షో తొలి ఎపిసోడ్‌ను గోవాలో జరుగుతోన్న 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ)లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా 'ది రానా దగ్గుబాటి షో' పేరుతో ఓ టాక్ షో స్ట్రీమింగ్ కానుంది.



## హిందీలో రెండో సినిమా.. ఆ అగ్రిమెంట్‌పై తారక్ సైన్ చేశాడా ఏంటీ..?

జూనియర్ ఎన్టీఆర్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ వార్ 2తో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ సినిమా విడుదల కాకముందే తారక్ మరో హిందీ సినిమాకు సంతకం చేశాడన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం యశ్ రాజ్ ఫిలిమ్స్‌తో తారక్ మరో భారీ సినిమా కోసం చర్చలు జరుపుతున్నాడని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్‌గా మారింది.

ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథ తారక్‌కు నచ్చిందట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే 2025 చివరలో ఈ సినిమా లాంచ్ కాబోతుందట. ప్రస్తుతానికి ఆ డైరెక్టర్ ఎవరనేది సస్పెన్స్ నెలకొంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ తరచూ స్టార్ యాక్టర్లలో మూడు సినిమాల ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిసిందే. మరి ఎన్టీఆర్ కూడా ఇలాంటి అగ్రిమెంట్‌కు సంతకం ఏమైనా చేశాడా..? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఏదేమైనా తారక్ త్వరలో హిందీలో రెండో సినిమాకు సైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడన్నది మాత్రం నిజమేనని తాజా వార్తలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకున్న తారక్ ఇక హిందీలో కూడా తన సత్తా చూపించాలని డిసైడ్ అయినట్టు తాజా న్యూస్ హింట్ ఇచ్చేస్తుంది.



# అతడెవరో అందరికీ తెలుసు..

## రిలేషన్‌షిప్‌పై ఓపెన్ అయిపోయిన రష్మిక

టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబోలో టాప్‌లో ఉంటుంది విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ ఇద్దరు ఆఫ్ స్క్రీన్‌లో కూడా సూపర్ బాండింగ్ మెయింటైన్ చేస్తుంటారని తెలిసిందే. ఎప్పటికప్పుడు కలిసి కనిపిస్తూ నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తుంటారు. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్‌లో ఉన్నారని చాలా కాలంగా నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే దీనిపై మాత్రం అటు రష్మికకానీ, ఇటు విజయ్ దేవరకొండ కానీ సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. అభిమానుల్లో నెలకొన్న డైలామాకు రష్మిక మందన్నా చెక్ పెట్టేసింది. చెన్నైలో జరిగిన పుష్ప 2 వేడుకలో తన రిలేషన్ షిప్ స్టేటస్‌పై ఓపెన్ అయిపోయింది కన్నడ సోయగం. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? అతడు ఇండస్ట్రీ చెందిన వాడేనా..? అని యాంకర్ అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అతడెవరో అందరికీ తెలుసునని చెప్పింది. రష్మిక సమాధానంతో ఆడిటోరియం అంతా అరుపులు,కేకలతో దద్దరిల్లిపోయింది. విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌షిప్‌పై చాలా కాలంగా నెలకొన్న సస్పెన్స్‌కు తాజా కామెంట్స్‌తో ఫుల్ స్టాప్ పెట్టేసింది రష్మికమందన్నా. మరోవైపు ఇటీవలే తాను డేటింగ్‌లో ఉన్నానని, ఇప్పుడు తన వయస్సు 35 ఏండ్లు. ఇంకా సింగిల్‌గా ఉండమంటారా..? అందరం ఏదో ఒకటైంలో పెళ్లి చేసుకోవాల్సిందే..అంటూ రిలేషన్‌షిప్ గురించి హింట్ ఇచ్చేశాడు విజయ్ దేవరకొండ. ఈ లెక్కన త్వరలోనే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా పెండ్లిపై క్లారిటీ వచ్చే అవకాశాలు లేక పోలేదంటున్నారు సినీ జనాలు.



# ఐపీఎల్ వేలంలో రిషబ్ పంత్

# నయా రికార్డ్..

## అయ్యర్‌ను వరించిన అదృష్టం



### శ్రేయాస్‌కు 26.75 కోట్లు, వెంకటేశ్‌కు 23.75 కోట్లు

ఐపీఎల్ మెగావేలం-2025

ఐపీఎల్ రేంజ్ ఏందో మరోసారి తెలిసొచ్చింది. ప్రపంచంలో అత్యంత ధనిక లీగ్‌గా వెలుగొందుతున్న ఐపీఎల్‌లో క్రికెటర్లపై కనక వర్షం కురిసింది. జెడ్డా(సౌదీఅరేబియా) వేదికగా జరిగిన ఐపీఎల్ మెగావేలంలో దాదాపు అందరి అంచనాలకు అనుగుణంగానే రిషబ్ పంత్, శ్రేయాస్ అయ్యర్ జాక్‌పాట్ కొట్టారు. ఢిల్లీ నుంచి బయటకు వచ్చిన పంత్‌ను ఏకంగా 27 కోట్లతో లక్నో కైవసం చేసుకుంది. సుదీర్ఘ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరగా రికార్డయ్యింది. ఐపీఎల్ విన్నింగ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను 26.75 కోట్లకు పంజాబ్ దక్కించుకుంది. పంత్, అయ్యర్‌కు మధ్య కేవలం 25 లక్షల తేడానే. అసలు ఎవరి ఊహాకందని విధంగా కేకేఆర్ స్టార్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ 23.75కోట్లకు తిరిగి అదే జట్టు తీసుకోగా, అర్ష్‌దీప్‌సింగ్, యుజువేంద్ర చాహల్ 18 కోట్లతో పంజాబ్ జట్టులోకి వచ్చారు. మహమ్మద్ షమీ..హైదరాబాద్‌కు రాగా, మియాభాయ్ సిరాజ్.. ఆర్‌సీబీ నుంచి గుజరాత్‌కు మారాడు. మొత్తంగా వేలం తొలి రోజే రికార్డులు బద్దలయ్యాయి.

### అయ్యర్స్ అదుర్స్

కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్ వేలంలో హాట్‌కేకులా మారాడు. తొలి నుంచి పంజాబ్, ఢిల్లీ..అయ్యర్‌ను దక్కించుకునేందుకు ఆసక్తి కనబరిచాయి. ఈ రెండు ఫ్రాంచైజీలు ఎవరికీ అవకాశం ఇవ్వకుండా పోటీని నడిపించాయి. ఒకరిని మించి ఒకరు పెంచుకుంటూ పోవడంతో ఐపీఎల్‌లో అత్యధిక ధర రికార్డు (స్టార్క్-24.75కోట్లు)ను అయ్యర్ దాటేశాడు. ఆఖరి వరకు ఢిల్లీ పోటీపడ్డా పంజాబ్ 26.75 కోట్లతో తమ వశం చేసుకుంది.

# ఆసీస్‌తో తొలి టెస్టులో భారత్ ఘన విజయం

## ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 లీడ్



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ శు భారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో జస్ప్రీత్ బుమ్రా నేతృత్వంలోని భారత జట్టు ఘన విజయం సాధించింది. ఏకంగా 295 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. దాంతో ప్రతిష్ఠాత్మక సిరీస్‌లో ఇండియా టీమ్ 1-0 ఆధిక్యాన్ని నమోదు చేసింది.

తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ కేవలం 150 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. దాంతో గెలుపు అసాధ్యమే అనుకున్నారంతా. తర్వాత తొలి ఇన్నింగ్స్ ఆడిన ఆస్ట్రేలియా కూడా 104 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆడిన భారత్.. యశస్వి జైస్వాల్ (161 పరుగులు), విరాట్ కోహ్లీ (100 పరుగులు), కేఎల్ రాహుల్ (77 పరుగులు) అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో 487 పరుగుల భారీ స్కోర్ సాధించి మరో మూడు వికెట్లు ఉండగానే డిక్లేర్ చేసింది. అనంతరం 534 పరుగుల భారీ లక్ష్య చేధన కోసం బరిలో దిగిన ఆస్ట్రేలియా కేవలం 238 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. 295 పరుగుల భారీ తేడాతో మ్యాచ్‌ను చేజార్చుకుంది. మరో రోజు మిగిలి ఉండగానే మ్యాచ్ ముగిసింది. భారత్ 1-0 లీడ్ దక్కింది.

